అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శనివారం 09, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :234 | పేజీలు :05

రేపు కేటీఆర్ రాక

- నగరంలో బీఆర్ఎస్ నేత కుమార్తె వివాహానికి హాజరు
- హన్మకొండ పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ !

03

విజయోత్సవ సంబురం

- రాష్ట్రవ్యాప్తంగా వేడుకలకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం
- నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు నిర్వహణ
- 25 రోజులపాటు అభివృద్ధి పనులు..

03

అర్జున్@2

ప్రపంచ నంబర్ -2గా ఓరుగల్లు కుర్రాడు

- ఎలో రేటింగ్ 2, 809 పాయింట్లతో చరిత్ర సృష్టించిన మొనగాడు
- భారత చదరంగంలో రాకెట్‌లా దూసుకుపోతున్న అర్జున్ ఇరిగేశి
- తెలంగాణ తొలి గ్రాండ్ మాస్టర్‌గా రికార్డు
- తల్లిదండ్రుల ప్రోత్సాహం.. కోచ్‌ల శిక్షణతో చెస్‌లో అత్యద్భుత ప్రతిభ
- మెరుగైన రేటింగ్ ఉన్న ఆటగాళ్లపై సంచలన విజయాలు
- వరిస్తున్న జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు..
- మాస్టర్స్ కప్ చెస్ టోర్నీ విజేత అర్జున్‌పై 'అక్షర దర్బార్' ప్రత్యేక కథనం

02

అతడు పావు కదిపితే ప్రత్యర్థులు చిత్తవాల్సిందే.. ఎత్తుకు పైఎత్తు వేశాడంటే ఎవరైనా ఆట నుంచి నిష్క్రమించాల్సిందే.. పిన్న వయస్సులోనే అద్భుత ప్రదర్శనతో చదరంగంలో చరిత్ర సృష్టిస్తున్నాడు హన్మకొండ కుర్రాడు. తనకంటే మెరుగైన రేటింగ్ ఉన్న ఆటగాళ్లపై సంచలన విజయాలు నమోదు చేస్తున్నాడు. పదమూండ్లకే గ్రాండ్ మాస్టర్ హోదా.. పదుల సంఖ్యలో జాతీయ, అంతర్జాతీయ టైటిళ్లు సాధించి ఓరుగల్లు క్రీడా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేస్తున్నాడు అర్జున్ ఇరిగేశి.. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఏడేండ్లకే అరవై నాలుగు గళ్ల ఆటలోకి ప్రవేశించి భారత చదరంగ యవనికపై రాకెట్‌లా దూసుకుపోతున్నాడు. పతకాలు, ఛాంపియన్‌షిప్‌లు కొల్లగొడుతూ దేశానికి, తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తున్నాడు. ఇటీవల బ్రిటన్‌లో జరిగిన డబ్ల్యూఆర్ చెస్ మాస్టర్స్ ట్రోఫీని సొంతం చేసుకొని మరో ప్రతిష్టాత్మక టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈసీసీ క్లబ్‌లో గోల్డ్‌మెడల్ దక్కించుకోవడమేగాక తాజాగా చెన్నై వేదికగా జరిగిన మాస్టర్స్ కప్ చెస్ టోర్నీ విజేతగా నిలిచి సరికొత్త చరిత్ర లిఖించాడు. ఈ టోర్నీతో ఎలో రేటింగ్ 2, 809 పాయింట్లకు చేరుకొని ప్రపంచ నంబర్ 2 స్థానానికి ఎగబాకాడు అర్జున్.

మహారాష్ట్రకు తెలంగాణ కంకర.!

- రాయల్టీ లేకుండానే దందా
- రహదారి పోలీస్ స్టేషన్లకు నెలసరి మామూళ్లు

తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులను కొందరు ఫ్రాడ్ గాళ్లు ఆసరాగా చేసుకుంటున్నారు. వారి అవసరాలకై సరిహద్దులను చెరిపేసి ఇష్టంగా వ్యవహరిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించాల్సిన వ్యవస్థను తమ అధికార, ధన బలంతో కాంప్రమైజ్ చేసుకుంటూ సరికొత్త దందాకు తెరలేపుతుండగా అధికార యంత్రాంగం మిన్నకుండి పోతున్న తీరు ప్రశ్నార్థకంగా మారుతున్నది. తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దు మండలాలకు చెందిన కొందరు వ్యక్తులు తమ బ్రాడ్ మెంటాలిటీలను ఉపయోగించి వినూత్న దందాలకు పాల్పడుతుండగా పట్టించుకోవాల్సిన 353 జాతీయ రహదారి వెంబడి మండలాల అధికారులు కానివ్వండీ అంటూ పచ్చ జెండా ఊపుతున్నారు. ముఖ్యంగా పట్టించుకోవాల్సిన రహదారి వెంట పోలిస్ స్టేషన్ల అధికారులు తమకేం తెలియనట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

- అక్షరదర్బార్, కాటారం

04

గొంతు కోసి హత్య

గుర్రంపేటలో మహిళ మర్డర్

పోలీసుల అదుపులో కొడుకు?

04

భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట గ్రామంలో దారుణం జరిగింది. ఓ వితంతు మహిళ హత్యకు గురి కావడం కలకలం రేపింది. గుర్రంపేట గ్రామానికి చెందిన సకినాల సరస్వతి (38) భర్త చనిపోయాడు. ఆమెకు ఇద్దరు పిల్లలు. కూతురికి వివాహం చేసింది. కొడుకుని తన తల్లి గారి ఇంటి వద్ద చదివిస్తుంది. సరస్వతి మేకలను పెంచుకుంటూ గుర్రంపేటలో ఒంటరిగా జీవనం సాగిస్తుంది. మేకల కొట్టం వద్ద శుక్రవారం రాత్రి ఆమె హత్యకు గురైంది.

—అక్షరదర్బార్, వెంకటాపురం

దిగుబడి తగ్గి పెట్టుబడి రాక

రైతు ఆత్మహత్య

జిగ్నతండాలో విషాదం

03

పంట దిగుబడి రావడం లేదని, ఈ నేపథ్యంలో పెట్టుబడి కోసం చేసిన అప్పు తీర్చే అవకాశం లేదనే మనోవేదనతో ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం చంద్రుతండా శివారులోని జిగ్నా తండాలో ఈ ఘటన చోటు చేసుకుంది.

- అక్షరదర్బార్, వర్ధన్నపేట

రిపోర్టర్లు కావలెను

సంచలన కథనాలతో నిత్య నూతనంగా వెలువడుతున్న అక్షర దర్బార్ దినపత్రికలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఖాళీగా ఉన్న సెంటర్లలో రిపోర్టర్లుగా పనిచేయాలనుకుంటున్న వారికి ఇదే మా ఆహ్వానం..
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి.
ఆసక్తి గల వారు వివరాలను 9581856444 నంబర్‌కు వాట్సాప్ చేయండి

అక్షర దర్బార్ www.aksharadarbar.com voice of the people

ఖాళీగా ఉన్న డేట్‌లైన్లు

వరంగల్ | జనగామ | స్టేషన్ ఘన్‌పూర్ | భూపాలపల్లి
మహబూబాబాద్ | మరిపెడ | వర్ధన్నపేట | ములుగు | ఏటూరు నాగారం | ఎల్కతుర్తి

www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
09 శనివారం,2024

అర్జున్@2

ప్రపంచ నంబర్ –2గా ఓరుగల్లు కుర్రాడు

ఎలో రేటింగ్ 2, 809 పాయింట్లతో చరిత్ర సృష్టించిన మొనగాడు

భారత చదరంగంలో రాకెట్‌లా దూసుకుపోతున్న అర్జున్ ఇరిగేశి

తెలంగాణ తొలి గ్రాండ్ మాస్టర్‌గా రికార్డు

- తల్లిదండ్రుల ప్రోత్సాహం.. కోచ్‌ల శిక్షణతో చెస్‌లో అత్యద్భుత ప్రతిభ
- మెరుగైన రేటింగ్ ఉన్న ఆటగాళ్లపై సంచలన విజయాలు
- వరిస్తున్న జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు..
- మాస్టర్స్ కప్ చెస్ టోర్నీ విజేత అర్జున్‌పై 'అక్షర దర్బార్' ప్రత్యేక కథనం

అతడు పావు కదిపితే ప్రత్యర్థులు చిత్తవాల్సిందే.. ఎత్తుకు పైఎత్తు వేశాడంటే ఎవరైనా ఆట నుంచి నిష్క్రమించాల్సిందే.. పిన్న వయస్సులోనే అద్భుత ప్రదర్శనతో చదరంగంలో చరిత్ర సృష్టి స్తున్నాడు హన్మకొండ కుర్రాడు. తనకంటే మెరుగైన రేటింగ్ ఉన్న ఆటగాళ్లపై సంచలన విజయాలు నమోదు చేస్తున్నాడు. పదమూడేళ్లకే గ్రాండ్ మాస్టర్ హోదా.. పదుల సంఖ్యలో జాతీయ, అంతర్జాతీయ టైటిళ్లు సాధించి ఓరుగల్లు క్రీడా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేస్తున్నాడు అర్జున్ ఇరిగేశి.. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఏడేండ్లకే అరవై నాలుగు గళ్ల ఆటలోకి ప్రవేశించి భారత చదరంగ యవనికపై రాకెట్‌లా దూసుకుపో తున్నాడు. పతకాలు, ఛాంపియన్‌షిప్‌లు కొల్లగొడుతూ దేశానికి, తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తున్నాడు. ఇటీవల బ్రిటన్‌లో జరిగిన డబ్ల్యూఆర్ చెస్ మాస్టర్స్ ట్రోఫీని సొంతం చేసుకొని మరో ప్రతిష్టాత్మక టైటిల్‌ను తన ఖాతాలో వేసుకు న్నాడు. ఈసీసీ క్లబ్‌లో గోల్డ్‌మెడల్ దక్కించుకోవడమేగాక తాజాగా చెన్నై వేదికగా జరిగిన మాస్టర్స్ కప్ చెస్ టోర్నీ విజేతగా నిలిచి సరికొత్త చరిత్ర లిఖించాడు. ఈ టోర్నీతో ఎలో రేటింగ్ 2, 809 పాయింట్లకు చేరుకొని ప్రపంచ నంబర్ 2 స్థానానికి ఎగబాకాడు అర్జున్.

- సర్వేశ్ దూదికట్ల

తల్లిద్రండ్రుల ప్రోత్సాహంతో..

22 ఏండ్ల అర్జున్ ఇరిగేశి తల్లిదండ్రులు శ్రీనివాసరావు – జ్యోతి. అర్జున్ ఎల్‌కేజీ తిరుపతిలో పూర్తయింది. చిన్నప్పుడే కుటుంబం హన్మకొండకు షిఫ్ట్ అవడంతో ఇక్కడే బాల్యం, విద్యాభ్యాసం కొనసాగింది. అర్జున్‌లోని చురుకుదనం, ప్రతిభను గుర్తించిన తల్లి జ్యోతి చెస్‌లో శిక్షణ ఇప్పించాలని నిర్ణయించుకున్నారు. ఆమె ప్రోత్సాహంతోనే ఏడేండ్ల వయసులోనే అర్జున్ అరవై నాలుగు గడుల ఆటలోకి ప్రవేశించ ాడు. ఓరుగల్లులోనే చదరంగంలో ఓనమాలు నేర్చుకున్నాడు. నగరంలోని ఓ కోచ్ వద్ద శిక్షణ తీసుకున్నాడు. అక్కతో కలిసే నిత్యం సాధన చేశాడు. చదరంగమే లోకంగా గడి పాడు. కొద్దిరోజులకే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకా రుడిగా ఎదిగాడు. స్థానికంగా మొదలుపెట్టి అంతర్జాతీయ పోటీల్లోనూ సత్తాచాటడం ప్రారంభించాడు. కొడుకును ఛాంపియన్‌గా చూడాలన్న తల్లిదం డ్రుల ఆశయం ముందు ఆర్థిక ఇబ్బందులు చిన్నబోయాయి. బిడ్డ ఎదుగుదలను ఆపకూడదన్న ఉద్దేశంతో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అంతర్జాతీయ కోచ్‌లు, గ్రాండ్ మాస్టర్ల వద్ద శిక్షణ ఇప్పించారు తల్లిదండ్రులు. కన్నవాళ్ల కలలను సాకారం చేస్తూ అర్జున్ చిన్నవయస్సులోనే ప్రపంచ మేటి క్రీడాకారు డిగా ఎదిగాడు.

తెలంగాణ తొలి గ్రాండ్ మాస్టర్..

ప్రతిష్టాత్మకమైన గ్రాండ్ మాస్టర్ హోదాను అందుకోవడంలో అర్జున్ ఎదుగుదల వేగంగా సాగింది. 2018 ఏడాది ఆరంభానికి అతడు ఇంటర్నేషనల్ మాస్టర్ కూడా కాదు. జనవరిలో కోల్‌కతాలో తొలి ఐఎం (ఇంటర్నేషనల్ మాస్టర్) సాధించడంతోపాటు మొదటిసారి 2,500 రేటింగ్ అధిగమించాడు. తర్వాత రెండు నెలల్లోనే మరో రెండు ఐఎం నార్మ్‌లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఐఎం సాధించిన తర్వాత అర్జున్ వరుసగా విదేశీ టోర్నీల్లో ఆడారు. గత ఏడాది అక్టోబర్‌లో గ్రాండ్ మాస్టర్‌గా అవతరించాడు అర్జున్. 14 ఏండ్ల 11 నెలల 13 రోజుల్లోనే గ్రాండ్ మాస్టర్‌గా నిలిచిన ఘనతను సాధించాడు. భారత్ తరుపున గ్రాండ్ మాస్టర్‌గా గుర్తింపు దక్కించుకున్న అర్జున్.. తెలంగాణ రాష్ట్రం నుంచి తొలి గ్రాండ్ మాస్టర్‌గా నిలవడం విశేషం.

రికార్డుల మోత..

ఎనిమిదో ఏటనే చదరంగంలోకి అడుగుపెట్టిన అర్జున్.. రికార్డుల మోత మోగిస్తున్నాడు. లాత్వేనియన్ టోర్నీలో అంతవరకు ఓటమి ఎరుగని అమెరికా గ్రాండ్ మాస్టర్ ఫాబియానోను ఓడించాడు. వరల్డ్ చాంపియన్ కార్ల్‌సన్‌తో తలపడి పోటాపోటీగా ఆడాడు. ప్రపంచ నాలుగో ర్యాంక్ ఆటగాడు ఆర్మేనియా గ్రాండ్ మాస్టర్ లెవాన్ అరోవియన్‌పై నెగ్గాడు. బ్లిడ్జ్ విభాగంలో అత్యుత్తమ ర్యాంక్ నమోదుచేశాడు. టాటీ స్టీల్ చెస్ ఛాలెంజర్స్ టైటిల్ సొంతంచేసుకొని ప్రతిష్టాత్మక మాస్టర్స్ టోర్నీకి అర్హత సాధించాడు. 2018లో ఇంటర్నేషనల్ మాస్టర్, గ్రాండ్ మాస్టర్ హోదా కొల్లగొట్టాడు. 18 ఏండ్ల పిన్న వయస్సులోనే జాతీయ సీనియర్ చెస్ ఛాంపియన్ షిప్ టైటిల్ సాధించాడు.

మోదీ.. అబద్ధాలు మానుకో..

- నేను నిజాలు చెప్పేందుకే వచ్చా..
- ప్రధాని విమర్శలకు జవాబు ఇచ్చా..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..
- మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం

అక్షరదర్బార్, హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ ప్రభుత్వంపై అబ్బద్ధాలు చెప్పడం మానుకో వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహారాష్ట్ర బీజేపీ నేతలు కొద్దిరోజులుగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా తెలంగాణలో కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్ధాలు చెప్పడం మొదలుపెట్టారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ముంబైలో రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. రేవంత్ మాట్లాడుతూ.. మోదీ అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే.. తాము నిజాలు చెబుతూనే ఉంటామని అన్నారు. అందుకే నేను మహారాష్ట్ర ప్రజలకు తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పడానికి ఇక్కడకు వచ్చానని స్పష్టం చేశారు. దేశంలో మహారాష్ట్ర లోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు జరిగాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయని ఆరోపించారు. నల్లచట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారన్నారు. తెలంగాణలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చామని... ఇచ్చిన మాట ప్రకారం 25 రోజుల్లో 22,22,067 మంది రైతులకు రూ.17,869 కోట్లు మాఫీ చేశామని తెలిపారు. ఎవరికైనా వివరాలు కావాలంటే ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణ రైతుల విషయంలో మోదీ విమర్శలకు సరైన సమాధానం ఇచ్చామన్నారు. ఆ తర్వాత ఆయన తన ట్వీట్‌ను డిలీట్ చేసుకున్నారని రేవంత్ చెప్పారు.

హుజూరాబాద్ లో ఉద్రిక్తత..

అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

అక్షరదర్బార్, కరీంనగర్: హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద కౌశిక్ రెడ్డి చేపట్టిన ధర్నా తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కౌశిక్ రెడ్డి ఇవాళ ధర్నా చేపట్టారు. అనుమతి లేకుండా వందలాది ఒక్కసారిగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకోవడంతో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యేతో సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఈక్రమంలో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన ఆయన్ను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

స్పృహ తప్పి పడిపోయిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతుల ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో ఒడిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయిశ్చర్ ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పర్గం మల్లారెడ్డి పాల్గొన్నారు.

రేపు కేటీఆర్ రాక

- నగరంలో బీఆర్ఎస్ నేత కుమార్తె వివాహానికి హాజరు
- హన్మకొండ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ !

అక్షరదర్బార్, హన్మకొండ: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేపు హన్మకొండకు రానున్నారు. ఆదివారం నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరగనున్న పార్టీ నేత కుమార్తె వివాహానికి ఆయన హాజరుకానున్నారు. అనంతరం హన్మకొండలోని పార్టీ జిల్లా కార్యాలయాన్ని సందర్శించనున్నారు. అక్కడ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఆ తర్వాత అక్కడే కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.

దిగుబడి తగ్గి పెట్టుబడి రాక..

- రైతు ఆత్మహత్య
- జిగ్నతండాలో విషాదం

అక్షరదర్బార్, వర్ధన్నపేట: పంట దిగుబడి రావడం లేదని, ఈ నేపథ్యంలో పెట్టుబడి కోసం చేసిన అప్పు తీర్చే అవకాశం లేదనే మనోవేదనతో ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం చంద్రుతండా శివారులోని జిగ్నా తండాలో ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం జిగ్నాతండాకు చెందిన రైతు బానోతు మైబు (35)కు సొంతంగా ఎకరం వ్యవసాయ భూమి ఉంది. దీనికి తోడు రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. అందిన చోటల్లా అప్పుచేసి పంటలకు పెట్టుబడి పెట్టాడు. ఆశించిన దిగుబడి రావటం లేదు. ఇదే సమయంలో గత ఏడాది వ్యవసాయంలో వినియోగించడం కోసం రుణం తీసుకుని ఓ ట్రాక్టర్ కొనుగోలు చేశాడు. ఆ ట్రాక్టర్ కు సంబంధించిన వాయిదాలు డబ్బు కూడా చెల్లించ లేని పరిస్థితి ఏర్పడింది. దీంతో రెండు నెలల నుంచి మనోవేదన చెందుతున్నాడు. ఈ క్రమంలో అప్పు బాధతో మనస్తాపానికి గురైన రైతు మైబు గురువారం పంట పొలం వద్దకు వెళ్లి వస్తానని ఇంట్లో కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లాడు. ఆ తర్వాత పంట సాగులో పెట్టుబడి కూడా రావట్లేదని, పురుగు మందు తాగానని రైతు మైబు తన భార్య బానోతు రజితకు ఫోన్ ద్వారా చెప్పాడు. వెంటనే కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి మందు తాగి పడి ఉన్న రైతు మైబును వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మైబు చనిపోయినట్లు మృతుడి భార్య రజిత శనివారం పోలీసులకు తెలియజేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. జిగ్నాతండాలో విషాదం అలుముకుంది.

కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవ సంబురం

- రాష్ట్రవ్యాప్తంగా వేడుకలకు శ్రీకారం
- నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు నిర్వహణ

అక్షరదర్బార్, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్న నేపథ్యంలో నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజా విజయోత్సవాల నిర్వహణపై భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఈ భేటీలో పలు నిర్ణయాలు తీసుకోవడంతోపాటు రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసింది. దివంగత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభించి... పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వరకు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించింది. విజయోత్సవాల్లో భాగంగా భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ 25 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ నుంచి గ్రామస్థాయి వరకు ఈ సంబురాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

- మంత్రి పొన్నం ప్రభాకర్ కు భూ నిర్వాసితులు కమిటీ వినతి

అక్షర దర్బార్ మల్హర్ : తాడిచెర్ల గ్రామం నుంచి ఖమ్మంపెల్లికి వెళ్లే రోడ్డును ధ్వంసం చేసిన ఏ మార్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసిత హక్కుల సాధన కమిటీ తరపున హైదరాబాదులోని మంత్రి హెడ్ క్వార్టర్ లో వినతి పత్రాన్ని అందించారు. ప్రజల సౌకర్యార్థ ల కోసం ఆర్ అండ్ బి శాఖ రోడ్డును లక్షలు వెచ్చించి వేసిన రోడ్డును ఎమ్మార్ కంపెనీ తొలగించి ప్రజలకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది, గ్రామ ప్రజలు ఎన్నిసార్లు ఎమ్మార్ దృష్టికి తీసుకువెళ్లిన పెడచెవున పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును కమిటీ సభ్యులు మంత్రికి వివరించారు. గత 7

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న భూనిర్వాసితులు

ఏండ్లుగా డేంజర్ జోన్ లో నివసిస్తున్నామని, ప్రతిరోజు బ్లాస్టింగ్ చేయడం వలన, మా ఇండ్లు బీటలు వారుతున్నాయని, భయాందోళనలతో కాలం వెల్లదీస్తున్నామని , గత ప్రభుత్వంలో మాకు నిరాశే ఎదురైందని, ఇప్పుడు మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యను పరిష్కరించాలని, పంట భూములను కోల్పోయిన మాకు జీవనోపాధి చూపించడంలో జెనుకో సంస్థ విఫలమైందని వివరించారు, ఎమ్మార్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులను , శ్రమ దోపిడీ చేస్తూ తక్కువ వేతనమిస్తూ కాలం వెల్లదీస్తుంది , కంపెనీలో పనిచేసే కార్మికులందరికీ జన్కో జీతాలు ఇప్పించాలని ఈ సందర్భంగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల కాపురం గ్రామాల జెన్కో భూ నిర్వాసితులహక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి ,ప్రధాన కార్యదర్శి తాండ్ర సంతోష్, కమిటీ సభ్యులు ఇందారపు ఎల్లయ్య, మాటూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మహారాష్ట్రకు తెలంగాణ కంకర!

- రాయల్టీ లేకుండానే కంకర దందా
- రహదారి పోలీస్ స్టేషన్లకు నెలవారీ మామూళ్లు

అక్షరదర్బార్, కాటారం : తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులను కొందరు ఫ్రాడ్ గాళ్లు ఆసరాగా చేసుకుంటున్నారు. వారి అవసరాలకై సరిహద్దులను చెరిపేసి ఇష్టంగా వ్యవహరిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించాల్సిన వ్యవస్థను తమ అధికార, ధన బలంతో కాంప్రమైజ్ చేసుకుంటూ సరికొత్త దందాకు తెరలేపుతుండగా అధికార యంత్రాంగం మిన్నకుండి పోతున్న తీరు ప్రశ్నార్థకంగా మారుతున్నది. తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దు మండలాలకు చెందిన కొందరు వ్యక్తులు తమ బ్రాడ్ మెంటాలిటీలను ఉపయోగించి వినూత్న దందాలకు పాల్పడుతుండగా పట్టించుకోవాల్సిన 353 జాతీయ రహదారి వెంబడి మండలాల అధికారులు కానివ్వండీ అంటూ పచ్చ జెండా ఊపుతున్నారు. ముఖ్యంగా పట్టించుకోవాల్సిన రహదారి వెంట పోలీస్ స్టేషన్ల అధికారులు తమకేం తెలియనట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

- రాయల్టీ లేకుండానే కంకర దందా

తెలంగాణ,మహారాష్ట్ర రాష్ట్రాలు సరిహద్దులుగా ఉండడం ఆపై తెలంగాణలో కంకరకు సంబంధించి తక్కువ రేట్లు ఉండగా మహారాష్ట్రలో సుదూరంగా క్రషర్స్ కంపెనీలు ఉన్నాయి. ఈనేపథ్యంలో మహారాష్ట్రలోని సిరొంచ కేంద్రంగా నివాసముంటున్న ఓ వ్యక్తి అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని రూపొందించుకున్నాడు. ఇందుకుగాను తెలంగాణలోని కాళేశ్వరం, మహదేవపూర్, కాటారం, భూపాలపల్లి మండలాలకు చెందిన తమ సామాజిక వర్గ వ్యక్తులతో చేతులు కలిపాడు. వీరంతా తమ మండలాల్లోని పోలీస్ అధికారులని మేనేజ్ చేసుకుంటుండగా మహారాష్ట్రకు చెందిన సదరు వ్యక్తి బాజాప్తా తెలంగాణ కంకరను మహారాష్ట్రకు తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నట్లు సమాచారం. సిరొంచాలో బీటీ రోడ్ల కాంట్రాక్టు తీసుకున్నానని ఇందుకోసం తెలంగాణకు చెందిన అధికారులకు సదరు కంకరకు సంబంధించి నకిలీ పత్రాలను చూపించి కంకరను తీసుకెళ్తుండగా సంబంధిత అధికారులు అవేమి పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో తూగుతుండడం గమనార్హం.

- రహదారి పోలీస్ స్టేషన్లకు మామూళ్లే

తెలంగాణ కంకర ను మహారాష్ట్ర కు తరలించడానికి సరైన నిబంధన లు ఉండగా అవేం పట్టని సదరు వ్యక్తి ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నాడు. వరంగల్ నుంచి మొదలుకుని ఉండే రహదారి వెంట పోలీస్ స్టేషన్ లకు నెల మామూళ్ళు ఇస్తున్నట్లు గా సమాచారం. గత ఐదేళ్లుగా ఈ కంకర ట్రాన్స్ పోర్ట్ తతంగం జరుగుతుండగా అక్కడి అధికారులందరికి లాభం చేకూరినట్లు తెలుస్తోంది.. ముఖ్యం గా కాళేశ్వరం పరిధి లో పనిచేసే పోలీస్ స్టేషన్ అధికారులకు ఈ తతంగం పై ఎక్కువ అవగాహన తో పాటు పారితోషకం ఉందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కాగా కంకర తరలింపు వ్యవహారం పట్ల మైనింగ్ శాఖ అధికారులకు సైతం అధికారాలుండగా వారు పట్టించుకోకుండా పోలీస్ శాఖ ఏం చేస్తున్నారని వారు కూడా పట్టించుకోవచ్చు కదా అనే నిర్లక్ష్యపు సమాధానాలు ఇవ్వడం గమనార్హం.

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

ఓటరుగా నమోదు చేసుకోవాలి

తహసీల్దార్ కల్వల సత్యనారాయణ

అక్షర దర్బార్, శాయంపేట : 18 ఎళ్లు నిండిన యువతీ, యువకులు తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని శాయంపేట తహసీల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని 15 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో బిఎల్వోలు శని, ఆదివారాలలో అందుబాటులో ఉంటారని జనవరి 1న 18 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ లిస్టులో ఏవైనా తప్పులు ఉంటే ఫారం-8 ద్వారా సవరణ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు ఆర్ ఐ రమేష్ , సీనియర్ అసిస్టెంట్ అచ్చారావు జూనియర్ అసిస్టెంట్ శైలజ బి ఎల్ వోలు వంగేటి సత్యం సదయ్య రత్నమాల శ్వేత రాజు తులసి మోహన్ పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అంగన్ వాడీ కేంద్రాలు

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు సమయపాలన పాటించడం లేదు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు ప్రాజెక్ట్ అధికారిని లంచాల మత్తులో తూగుతూ కొన్ని అంగన్వాడి కేంద్రాలను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. శనివారం మండలంలోని బొమ్మపూర్ 1 అంగన్వాడి కేంద్రం ఉదయం 10 గంటలైనా తెరుచుకోకపోవడంతో పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి సెంటర్ కు వచ్చి తిరిగి వెళ్ళిపోవడం జరిగింది. కాగా కొన్ని సెంటర్ల అంగన్వాడీ కార్యకర్తలు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించినా ఐసిడిఎస్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్వాడి సెంటర్ ల పనితీరు బాగుండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



ఉదయం 10 గంటలైనా తెరుచు కోని అంగన్ వాడీ కేంద్రం

మహిళ గొంతు కోసి హత్య

- గుర్రంపేటలో మహిళ మర్డర్
- పోలీసుల అదుపులో కొడుకు?

అక్షరదర్బార్, వెంకటాపురం: భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట గ్రామంలో దారుణం జరిగింది. ఓ వితంతు మహిళ హత్యకు గురి కావడం కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం.. గుర్రంపేట గ్రామానికి చెందిన సకినాల సరస్వతి (38) భర్త చనిపోయాడు. ఆమెకు ఇద్దరు పిల్లలు. కూతురికి వివాహం చేసింది. కొడుకుని తన తల్లి గారి ఇంటి వద్ద చదివిస్తుంది. సరస్వతి మేకలను పెంచుకుంటూ గుర్రంపేటలో ఒంటరిగా జీవనం సాగిస్తుంది. మేకల కొట్టం వద్ద శుక్రవారం రాత్రి ఆమె హత్యకు గురైంది. శనివారం ఉదయం మేకల కాపరులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ములుగు సర్కిల్ ఇన్ స్పెక్టర్ శంకర్, వెంకటాపురం ఎస్ఐ సతీష్ గుర్రంపేటలోని సంఘటన స్థలాన్ని సందర్శించారు. సరస్వతి మృతదేహాన్ని పరిశీలించి ఆమె గొంతు కోసి ఉండడాన్ని గుర్తించారు. హత్యకు దారి తీసిన పరిస్థితులను తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ బృందాలతో ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ములుగు సిఐ శంకర్ తెలిపారు. అయితే పోలీసులు మృతురాలి కొడుకును అదుపులోకి తీసుకునే విచారిస్తున్నట్లు తెలిసింది. సరస్వతి కొడుకే ఆమెను హత్య చేసి ఉంటాడని స్థానికంగా ప్రచారం జరుగుతుంది. మృతురాలి కొడుకుని అదుపులోకి తీసుకున్న విషయాన్ని పోలీసులు ధృవీకరించలేదు.

వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలి

- సర్వే ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి
- కలెక్టర్, కమిషనర్ తో కలిసి సర్వే తీరు పరిశీలన

అక్షరదర్బార్, హనుమకొండ: గ్రామాల్లో సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లు ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. శనివారం హనుమకొండ వడ్డేపల్లి పరిధిలోని శ్రీనగర్ కాలనీలో ఎన్యుమరేటర్లు సర్వే చేస్తుండగా సర్వే తీరును ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంబంధిత సర్వే ప్రాంతంలోని కుటుంబాలకు ముందస్తుగా సమాచారం ఇచ్చినట్లయితే త్వరగా సర్వే పూర్తి చేయవచ్చని సూచించారు. సర్వే చేసిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించారా లేదా అనేది మున్సిపల్ అధికారులు తమ సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఆయనవెంట అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర అధికారులు ఉన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

ములుగు జిల్లా కలెక్టర్ పిలుపు

రేపు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డే

అక్షరదర్బార్, ములుగు: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025లో భాగంగా 01.01.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవడానికి ఈ రోజు నిర్వహించడం జరుగుతుందని, రేపు ఆదివారం కూడా ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో నూతన ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సరి చేయుట, మరణించిన వ్యక్తుల వివరాలు తొలగించడంతో పాటు ఈ ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటరు జాబితాలో మార్పునకు దరఖాస్తు చేసుకోవడానికి రేపు 10వ తేదీ ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఓటర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు.

మల్లారంలో గోపాష్టమి వేడుకలు

అక్షర దర్బార్ మల్హర్ : కార్తీక మాసం శుక్లపక్షంలో వచ్చే అష్టమినే గోపాష్టమి అంటారు గోపాష్టమి రోజున శ్రీకృష్ణుడు గోవులను పూజించాడు ఈ గోపాష్టమినే గోపూజ అని కూడా అంటారు. గోపాష్టమి సందర్భంగా మలహర్ మండలంలోని మల్లారం గ్రామంలోని శ్రీ శివ పంచాయతన సహిత భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గోపూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులందరూ కూడా గోవుకు నవధాన్యాకు కలిపిన బెల్లము నానబెట్టిన అటుకులు బెల్లము నైవేద్యంగా తినిపించారు. గోవులో సర్వదేవతలు కొలువై ఉంటారని గోవును పూజిస్తే సర్వదేవతలను పూజించిన ఫలితం కలుగుతుందని అంతేకాకుండా గోవులను సంరక్షించడం వల్ల పాడి పంటలు సమృద్ధిగా వర్ధిల్లుతాయని తద్వారా గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని ఆలయ అర్చకులు శ్యాంసుందర్ శర్మ తెలిపారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్

అక్షరదర్బార్, మరిపెడ: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామ శివారులో శనివారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, రామచంద్ర నాయక్ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే రామచంద్రునాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ ఆయిలుమల్లు, కాంగ్రెస్ పార్టీ నేతలు రఘువీరారెడ్డి, నరసింహారెడ్డి, తేజావత్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

- లక్ష్యాలు ఉన్నంతంగా ఉండలి

- లయన్స్ జిల్లా పీఆర్ ఓ రాంగోపాల్ రెడ్డి

అక్షరదర్బార్, పర్వతగిరి: వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థినులకు శనివారం హనుమకొండ ట్రై సిటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్స్, బీపీ ఆపరేటర్, థర్మల్ స్కీనర్, వేయింగ్ మిషన్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ జిల్లా పీఆర్ ఓ కటంగూరు రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆడ పిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. విద్యార్థినులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎలాంటి సమస్యను అయినా మనసులో దాచుకోకుండా తమ టీచర్లతో పంచుకోవాలని అన్నారు. విద్యార్థినిలందరు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిల్లో స్థిరపడాలని అన్నారు. అమ్మాయిలు ఈ రోజు అంతరిక్షము లోకి కుడా వెళ్లుచున్నారని, మీరు కూడా ఉన్నత లక్ష్యాలు ఏర్పారుచుకోవాలని పేర్కొన్నారు. క్లబ్ అధ్యక్షులు పెట్లోజు సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా, జోన్ చైర్మన్ గుండా వాసుదేవ్, ఎమ్ ఆర్ సి స్టాఫ్ గారె జయరాజ్, సి. ఆర్టీలు ఎన్. సరోజ, ఎన్. రాణి, ఏ.శోభా రాణి, జి. విజయ, జె. శిరీష, జి. సునిత. టి.రజిత, ఎమ్. స్వప్న, జి. దివ్య విద్యార్థినులు పాల్గొన్నారు

సమన్యాయం కోసం సమగ్ర సర్వే

*** సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

అక్షరదర్బార్, స్టేషన్ ఘణపురం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వేతో రాష్ట్రంలోని ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం కేంద్రంలోని మోడల్ కాలనీలో జరుగుతున్న సమగ్ర సర్వేను స్వయంగా ఆయన శనివారం పరిశీలించారు. ఈ సర్వేతో సమగ్ర కుటుంబ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన మొదలైన వివరాలతో పొందుపరచబడిన సమగ్ర సర్వే బుక్ లెట్ పై ప్రజలకు వివరించారు. సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మంచి లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ఈ సమగ్ర సర్వే నిర్వహిస్తుందని తెలిపారు. రాజ్యాంగం ప్రసాదించిన రాయితీలు, ఇప్పటికీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందజేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సహాయం అందించాలి

రాష్ట్ర న్యాయ సేవా సంస్థ చైర్మన్ జస్టిస్ సుజయ్ పాల్

అక్షరదర్బార్, హనుమకొండ: న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు (తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఎగ్జిక్యూటివ్ చైర్మన్) జస్టిస్ సుజయ్ పాల్, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరి, వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వరంగల్ – చైర్మన్ బీవీ నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీహెచ్ రమేష్ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డా.సత్య శారదా, పి.ప్రావీణ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ తీగల జీవన్ గౌడ్, యం రమేష్ బాబు, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్లు బైరపాక జయకర్ సిరికొండ సంజీవరావు, ఉమ్మడి జిల్లాల న్యాయవాదులు, డీడబ్ల్యూఓ, డీఆర్డీఏ, మెప్మా, సఖి, భరోసా, బీసీ వెల్ఫేర్, మైనారిటీ, డీయంహెచ్ఓ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ తదితరులు హాజరయ్యారు. జస్టిస్ సుజయ్ పాల్ మాట్లాడుతూ ప్రజలకు ప్రాథమిక హక్కులు, విధుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా అందిస్తున్న న్యాయ సేవల గురించి ప్రజల్లో అవగాహన పెరగాలని అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ లీగ ల్ అవర్నెస్ పెరగాలన్నా. సేవల గురించి ప్రజలకు తెలియాలన్నారు. కార్యక్రమంలో డిడబ్ల్యుఓ, శ్రీ గురు దేవా చారిటబుల్ ట్రస్ట్, కేఎస్ఎం ఫౌండేషన్ ల ద్వారా వైకల్యం కలిగిన వారికి లింబ్స్, వీల్ చైర్లు, ట్రై-సైకిల్స్, స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ జరిగింది. కెయస్ యం ఫౌండేషన్ ద్వారా రెండు లాప్ టాప్ లను అందజేశారు.